మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో జీవీఎంసీ స్థలం ఆక్రమణ : బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో టౌన్ సర్వేనెంబర్ 348లో మిరియాల కాలనీ అక్రమాలకు గురైన స్థలాన్ని ఇప్పటికే అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు ఫిర్యాదులు చేసినప్పటికీ జీవీఎంసీ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తునట్లు వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జీవీఎంసీ అధికారులపై విరుచుకుపడ్డారు. శనివారం జీవీఎంసీ కార్యాలయంలో నాగ జగదీష్ టౌన్ ప్లానింగ్ ఏసీపీకి కు ఫిర్యాదు అంద జేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ. ఇప్పటికే లోకయుక్త ను కొంతమంది ఆశ్రయిం చారని, మున్సిపాలిటీకి చెందిన 16 సెంట్లు ప్రభుత్వ భూమిని ఉద్యోగులకు గృహాలు, హౌసింగ్ సొసైటీ సహకారంతో ఎల్ఐజీ తరహా గృహాలు నిర్మించారని, దాని పక్కనే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కళ్యాణ మండపం నిర్మాణం చేశామని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని ఇప్పుడు సచివాలయాలుగా వాడుకుంటున్నారని, దాని పక్కనే వైసిపి నాయకులు పలక రవి సర్వేనెంబర్ 348లో మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి 2018లో టౌన్ ప్లానింగ్ అధికారులు ప్లాను ఇవ్వడం జరిగిందని వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యులు మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో సదరు వ్యక్తి అతనికి ఉన్న స్థలం కంటే మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి 11 సెంట్లు స్థలం రిజిస్ట్రేషన్ చేసుకుని అధికార దుర్విని యోగంతో రిజిస్టర్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల మధ్య జరిగిన అక్రమ లావాదేవీ అని మున్సిపల్ అధికారులు ఎవరూ కూడా మున్సిపల్ స్థలాన్ని ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయించలేదని రాష్ట్రంలో ఏ మున్సిపల్ ఉద్యోగికి 11 సెంట్లు స్థలంలో ఇంటిని నిర్మించి ఇవ్వదని ఇది పూర్తిగా దురాక్రమని భూకబ్జా అయిందని,కనుక అన్ని రాజకీయ పక్షాలు ప్రజా సంఘాల సమక్షంలో జీవీఎంసీ సర్వేయర్ తో సర్వే చేయించి ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని 348 సర్వేలో ఇంకా మిగిలి ఉన్న భూమిని కూడా ఆక్రమించడానికి అధికారాన్ని వాడుకోవడానికి చూస్తున్నారని తక్షణమే సదరు విషయంపై చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల రామ చంద్రరావు, నూరే సతీష్, కోట్ని రామకృష్ణ, మల్ల గణేష్ కుప్పిలి జగన్మోహన్ అండిబోయిన శేషు, గుడాల సత్య నారాయణ ,పూడి త్రినాథ్ , బుద్ధ భువనేశ్వరరావు, విల్లూరి రమణబాబు , బుద్ధ ఈశ్వరరావు, పెంట కోట చంద్ర ,షేక్ ఖాదర్, బుద్ధ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో జర్నలిస్టుల కృషి అభినందనీయం

మ్యూజియంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖ పట్నం : చిత్రం.. భళారే విచిత్రం.. నేడు ప్రపంచాన్ని శాసిస్తున్న ఫోటోగ్రఫీ క్రేజీను తెలియజేస్తూ, ఓ చిత్రం ఎన్నో కళ్ళను కట్టి పడేస్తుంది... ఓ చిత్రం ఎన్నో గుండెలను తట్టి లేపుతుంది... ఓ చిత్రం ఎన్నో మనసులను హత్తుకుంటుంది... ఓ చిత్రం ఎన్నో సంఘటనలకు, సంఘ ర్షణలకు వేదికవుతుంది... అలాంటి చిత్రాలను ప్రజలకు అందించే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విశాఖ జీవీఎంసీ మ్యూజియంలో వైజాగ్ ఫోటో గ్రాఫర్స్ జర్నలిస్టుల అసోసియేషన్ (వివీజేఏ) ఆధ్వర్యంలో అనేక సందేశాత్మక అవార్డులు దక్కిన ఫోటోలతో ఎగ్జిబిషన్ ను శనివారం జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ సాయి కాంత్ వర్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్లో అనే చిత్రాలను కమిషనర్ తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. అనేక ఫోటోలు ఆలోచింపజేశాయన్నారు. ప్రకృతిలో అరుదైన చిత్రాలతో పాటు అనేక సంఘటనలతో కూడిన ఛాయా చిత్రాలు ఎంతో అద్భుతంగా ఆవిష్కరించిన ఫోటోగ్రాఫర్స్ ను ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు. జ్యోతి ప్రజల్వన చేసి ఫోటో ఎగ్జిబిషన్ తిలకించిన అనంతరం విద్యార్థులతో కమిషనర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు పివిఎస్ మూర్తి, కార్యదర్శి జి తిరుపతిరావు తో పాటు జివిఎంసి అడిషనల్ కమిషనర్ వై శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ రెవిన్యూ ఫణి రామ్, డాక్టర్ జహీర్ అహ్మద్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె ఆర్ దీవక్, కే రామకృష్ణ, ఎస్కే రఫీ, రాజా , విజయ్ కుమార్, మురళి, శ్రీను, విశ్వేశ్వర్ రెడ్డి, రాజేష్ , వేణు, నగేష్, శరత్, గణేష్, శివాజీ లతోపాటు విశాలాంధ్ర దినపత్రిక బ్యూరో చీఫ్ రిపోర్టర్ పి. రామకృష్ణ, ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్ రిపోర్టర్ గంట్ల శ్రీనుబాబు, సీనియర్ జర్నలిస్టులు కే నారాయణ, ఆదినారాయణ, నాగేశ్వర రావు, వర్మ, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక్ ప్రాంతం పరిధి 59వ వార్డ్ కార్పొరేటర్ పుర్రె పూర్ణ మరియు వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ గోలగాని హరి వెంకట కుమారి మరియు వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిదులు పాల్గొని స్థానిక గాజువాక డిపో వద్ద ఆంజనేయస్వామి గుడి ఎదురుగా సుమారు రు.20 లక్షలతో రూపాయలతో నిర్మించిన శ్రీ గోకుల యాదవ కమ్యూనిటీ సామాజిక భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతం పరిధిలో యాదవులకు ఉపయోగపడే రీతిలో భవనాన్ని సద్వినియోగం చేసుకొని యాదవ ఐక్యతను చాటాలని కోరారు తమ వంతు సాయం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత యాదవ తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'అగ్రి' అసోసియేషన్ వినతి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : అగ్రిగోల్డ్ ఏజెంట్లు, బాధితుల సమస్య పరిష్కారమయ్యే దిశగా మద్దతిచ్చి సహ కరించాలని కోరుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు సమక్షంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే. రామ కృష్ణకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా జిల్లా అసోసి యేషన్ నాయకులు కరణం మాణిక్యాలరావు, వై.ఏన్. భద్రం, సూరిబాబు లు సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించినాయన పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అగ్రిగోల్డ్ ఏజెంట్లకు, బాధితులకు న్యాయం జరిగే వరకూ అందిస్తామని తెలిపారు. **ట్రాన్స్ జెండర్స్ వినతి :** బస్సు యాత్రలో అనకాపల్లి వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణకు ట్రాన్స్ జెండర్స్ వినతిపత్రం అందజేశారు. తమకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చే విధంగా సహకరించాలని కోరారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ. ట్రాన్స్ జెండర్స్ వచ్చి తమ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు. సమస్యలపై ముఖ్యమంత్రికి రేపే లేఖ రాస్తానని తెలిపారు. న్యాయం జరిగే వరకూ కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలి

డిఎల్ఓ వ్యవస్థాపకుడు చెండా ఏలియా

విశాలాంధ్ర - అరకులోయ : రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలను కాంట్రాక్టు విధానంతో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని దండకారణ్య విమోచన సమితి వ్యవస్థాపకుడు సిహెచ్ ఏలియా డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకరులకు ప్రత్యేక ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసే సమయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని అప్పట్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టి లను కేజీబీవీ సి ఆర్ టి లతో పాటు గురుకులం, డిగ్రీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఆరోగ్య శాఖలలో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ఆయా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలకు వినతివత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

చింతపల్లిలో సీపీఐ బహిరంగ సభ నేడే

అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

విశాలాంధ్ర - చింతపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ, నియంతృత్వ విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ తలపెట్టిన ప్రచార జాతర బస్సు యాత్ర నేడు (ఆదివారం) చింతపల్లి చేరనున్న శుభసందర్భంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకత్వం హాజరుకానున్న ఈ భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులతో పాటు, పార్టీకి చెందిన వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



విశాలాంధ్ర - యస్. రాయవరం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాలాభిషేకం చేశారు .వెలుగు ఉద్యోగులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా కొరుప్రోలు తన క్యాంప్ కార్యాలయంలో పాలాభిషేకం చేసి స్వీట్లు పంచారు. ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగులు భద్రత సమస్య పరిష్కరించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న చోరవ అభినందనీయమని ఉద్యోగులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేయాలని ఎమ్మెల్యేకి విన్నవించారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొరుప్రోలు సర్పంచ్‌గా టీడీపీ మద్దతుదారులు గెలుపు

విశాలాంధ్ర - యస్.రాయవరం : మండలంలోని కొరుప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ కు జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులు గెలు పొందారు. గ్రామంలో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అవడంతో టీడీపీ తరఫున కర్రీ సూరి వేణి వైసీపీ తరఫున పోలవరపు హేమ ఎన్నికలకు బరిలో నిలిచారు. శనివారం గ్రామంలోని వార్డులు వారిగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం ఏడు గంటల నుండి ఓటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట ముగిసింది. సుమారు 3 240 ఓట్లు గాను 2420 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుగా కొద్దిసేపటికి ఓట్ల లెక్కింపు లోనే వైసిపి మద్దతుదారులైన పోలవరపు హేమ పై టిడిపి మద్దతుదారులైన కర్రీ సూరి వేణి 163 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. అనంతరం ఎన్నికల అధికారి వెంకట్ నారాయణ ఎన్నికల ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణం చేయించారు. ఎంపీడీవో రామచంద్రమూర్తి, పంచాయతీ కార్యదర్శులు రమేష్ బాబు, ప్రసాదు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరము గెలుపొందిన అభ్యర్థిని సత్కరించారు. లింగరాజుపాలెం గ్రామంలో ఐదో వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కుప్పాల నాగ నూక గౌరీ 11 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

భారీ బందోబస్తు : ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు నక్కపల్లి సిఐ అప్పన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బందోబస్తును ఎస్ఐ పొన్నాడ ప్రసాదరావు దగ్గరుండి పర్యవేక్షించారు. బందోబస్తు ఏర్పాట్లు నర్సీపట్నం ఏ ఎస్ పి అతిరాజ్ సింగ్ రాణా, అడిషనల్ ఎస్పీ పి.ఎన్ రావు పరిశీలించి పలు సూచనలు చేశారు.

అపోలో క్యాన్సర్ సెంటర్‌లో బిఎమ్‌టి యూనిట్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : నగరంలోని హెల్త్ సిటీ అపోలో క్యాన్సర్ సెంటర్ లో క్యాన్సర్ వ్యాధులకు అత్యాధునిక చికిత్స అందించే లక్ష్యంగా బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ యూనిట్ని అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేశారు. రక్త సంబంధిత క్యాన్సర్ వ్యాధులు కలిగిన రోగులకు ఈ యూనిట్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ అత్యాధునిక టెక్నాలజీ కలిగిన బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ యూనిట్ను ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చేతుల మీదుగా శనివారం లాంఛనంగా ప్రారంబోత్సవం చేశారు. బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ ప్రక్రియ అత్యంత కీలకమైందని అత్యాధునిక ప్రమాణాలతో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో క్యాన్సర్ వైద్యాన్ని అందించే దిశగా ఈ యూనిట్ ప్రారంభించడం జరుగుతుందని అపోలో క్యాన్సర్ సెంటర్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్టు డా. రాకేష్ రెడ్డి బోయ పేర్కొన్నారు. బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ అనేది దెబ్బతిన్న ఎముక మజ్జను భర్తీ చేయడానికి ఆరోగ్యమైన ఎముక మజ్జ మూల కణాల మర్పిడిని చేసే ఒక ప్రత్యేక వైద్య విధానమని ఆయన తెలియజేసారు. ల్యుకేమియా, లింఫోమా. కొన్ని జన్యుపరమైన రుగ్మతలు, హేమాటోలజికల్ రుగ్మతలతో బాధపడుతున్న రోగులకు ఈ బిఎమ్ఐ ప్రక్రియ కీలకమైన చికిత్సగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో రీజనల్ సీఈవో సుబ్రహ్మణ్యం, సిఓఓ, రామ చంద్ర, మెడికల్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ డా.రాకేష్ రెడ్డి, నెఫ్రాలజీ సీనియర్ కన్సల్టెంట్ డా. రవి రాజు, ఇతర వైద్యులు, అపోలో సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రి నాధుని దర్శించుకున్న అవంతి

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారిని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి సూర్య భ్రమరాంబ, పర్యవేక్షకులు త్రిమూర్తులు స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు వేద పండితులతో వేద మంత్రాల నడుమ బేడ ప్రదక్షిణ చేయించారు. విదప వీరు కప్పస్తంభం ఆలింగనం చేసుకుని, స్వామివారికి తమ తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనం స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి ప్రసాదాలను ఏ. ఈ. ఓ అందజేసారు. ఆయన వెంట స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో నులిపురుగుల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో, పెందుర్తి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సహకారంతో విద్యార్థిని, విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించి, మందుల ఫ్రీగా పంపిణి చేసారని ఆదర్శ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ఇ ఫ్లోరా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నుండి ఆరోగ్యం ఏ విధంగా కాపాడుకోవాలో పెందుర్తి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సిబ్బంది బాల కుమారి విద్యార్థులకు వివరించారు. తదుపరి కళాశాలలో సుమారు 400 మంది విద్యార్థులకు అల్బెండాజోల్ టాబ్లెట్ లను ఉచితంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ టి థియఫిలస్ మాట్లాడుతూ కళాశాలలో 22 కమిటీలు ఉన్నాయని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఆరోగ్య పరిరక్షణ అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని, కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా టాబ్లెట్స్ ఇస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంను ఆదర్శ్ డిగ్రీ కళాశాల హెల్త్ కేర్ కన్వీనర్ ఎన్ సునంద ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస రావు, ఎన్. బాల్బన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి రవిబాబు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉత్సాహంగా సైకిల్ యాత్ర ప్రారంభం

విశాలాంధ్ర - తగరపువలస, భీమునిపట్నం: విద్యారంగ అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల హాస్టళ్ల లో నెలకొన్న సమస్యల పరిష్కారాని కై ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో"విద్యార్థి సంఘర్షణ సైకిల్ యాత్ర" శని వారం భీమిలి లో ఉత్సాహంగా ప్రారంభమైంది. స్థాని కంగా ఉన్న ఎస్సీ, బిసి, సమీకృత బాలురు, బాలికల, కళాశాల హాస్టళ్ళ ను, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ను ఎస్ ఎఫ్ ఐ నాయకులు సందర్శించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్ జె నాయుడు మాట్లాడుతూ, సమస్యల వరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సొంత భవనాలు లేని చోట ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు రూ 3వేలకు పెంచాలని , సంక్షేమ హాస్టళ్లు సన్న బియ్యం సరఫరా చేయాలని, మరమ్మతు కు గురైన సంక్షేమ హాస్టళ్ల భవనా లకు నాడు నేడు నిధులతో మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పాఠ్య పుస్తకాలను పంపిణీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. పి జి విద్యార్థులకు విద్యా దీవెన అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు

ప్రశాంతంగా పోలింగ్... ఒక్క ఓటుతో గెలుపు



విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో శనివారం జరిగిన రేబాక, చినదొడ్డిగల్లు గ్రామ పంచాయితీ వార్డు మెంబర్లుల ఉప ఎన్నికలలో ఇద్దరు అభ్యర్థులు గెలుపొందారు. ఈ మేరకు రేబాక గ్రామ పంచాయితీకి 3వ వార్డు మెంబరుగా సాదిరెడ్డి బుజ్జమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చినదొడ్డిగల్లు గ్రామ పంచాయితీ 1వ వార్డుకు పోటీచేసిన సమీప అభ్యర్థిపై, నాయుడు నానాజీ ఒక్క ఓటు మెజార్టీతో గెలుపొందారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసారు. గ్రామంలో 144 సెక్షన్ అమలు చేసారు. గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగు అధికారి ఎన్నికల ధృవపత్రం అందజేసారు. వార్డు మెంబర్లుగా పొందిన అభ్యర్థులను వైకాపా నాయకులు వీసం రామకృష్ణ, వైఎస్ ఎంపిపి వెలగా ఈశ్వరరావు, రేబాక సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను తదితరులు అభినందించారు.

సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బంధం పైడిరాజు



విశాలాంధ్ర - పరవాడ : సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జిగా బంధం పైడిరాజును నియామకం అయ్యారు. ఈమేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య నుంచి పైడిరాజు నియామక పత్రాన్ని అందుకున్నారు. పైడిరాజు ఇది వరకూ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. సంఘం అభివృద్ధికి విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ సంక్షేమ సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిగా నియమించిన సంఘం అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్యకు పైడిరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గొరపల్లి వార్డు మెంబర్‌గా వైసీపీ అభ్యర్థి గెలుపు

విశాలాంధ్ర - పెందుర్తి : మండలంలోని గొరపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన వార్డు మెంబర్ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. రెండు సంవత్సరాల క్రితం వార్డు మెంబర్ తంగేటి అప్పారావు మరణించగా, శనివారం అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఆ వార్డులో మొత్తం 244 ఓట్లు ఉండగా 174 ఓట్లు పోలయ్యాయి. టిడిపి అభ్యర్థి చిన్నకు 25 ఓట్లు రాగా వైసిపి అభ్యర్థి తంగేటి దేవుడమ్మకు149 ఓట్లు వచ్చాయని అధికారులు ప్రకటించారు. దీంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని రాష్ట్ర ఇంగ్లీషు రిసోర్స్ పర్సన్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కోరుకొండ సత్య నారాయణ తెలిపారు. స్థానిక శ్రీచైతన్య పాఠ శాలలో ఇన్వెస్టిట్యూర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల ఏజీఎం ఎంవి సురేష్, ఆర్ఐ గోపినాథ్, ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, ఏఓ విజయ్, లోవేష్, వేణి ప్రియ, కల్పన, గౌరీ, గణేష్, సువర్ణరాజు పాల్గొన్నారు.

రైతులు పంట వివరాలను నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : ఖరీఫ్ పంటలు వేసిన ప్రతి రైతు వంట నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని గ్రామాల్లో వరి నాట్లు పూర్త యిన దృష్ట్యా గ్రామ రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ సహాయకుల ద్వారా పంట వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. వంట నమోదుతో పైరుకు పంటల భీమా వర్తిస్తుందన్నారు. ప్రకృతి విపత్తుల వలన పంట నష్టాలకు పరిహారం లభిస్తుంది అన్నారు. సున్నా వడ్డీ ఇతర పథకాలు ఈ పంట నమోదు వల్ల రైతులకు అందుతాయి అన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో యూరియా డిఏపి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ అధికారి తెలిపారు.

గ్రూప్-1కు ఎంపికైన అన్నదమ్ములు



విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడు గులలో స్థిరపడ్డ విశ్రాంత ఉపాధ్యా యుడు స్వర్గీయ ప్రతాపరావు నారాయణమూర్తి మనమళ్లు ఢిల్లీలో సివిల్స్ శిక్షణ పొంది గ్రూప్-1 ఫలితాల్లో ప్రతిభ కనపరిచారు. ఈ ఇద్దరిలో వి.వెంకటసాయి రాజేష్ అగ్నిమాపక శాఖ అధికారిగా, రెండవ కుమా రుడైన వి.వెంకటసాయి మనోజ్ వైద్య ఆరోగ్యశాఖలో వరిపాలన అధికారిగా నియ మితులయ్యారు. వీరి తండ్రి ఉమా మహేశ్వరరావు పదవి విరమణ చేయగా, తల్లి సాయి సుజాత ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నారు. వీరిని పలువురు అభినందనలు తెలియజేశారు.

21న ధర్నాను విజయవంతం చేయలని కరపత్రం పంపిణీ

విశాలాంధ్ర - అరకులోయ : పంచాయతీ కార్మికుల గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ ఆగస్టు 21వ తేదీన పాడే జిల్లా కలెక్టర్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ అరకులోయ మండలంలోని పలు గిరిజన గ్రామాలలో సీఐటీయూ మండల కార్యదర్శి జన్ని భగత్రామ్ శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్మికులు గ్రామాలను వీధులను పరిశుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల నిబంధతతో పనిచేస్తూ పర్యావరణ కాపాడుతూ చాలీచాలని వేతనాలతో బ్రతుకు బండి లాగిస్తున్న గ్రీన్ అంబాసిడర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు. పంచాయతీ కార్మికులకు చెల్లించవలసిన ఆరు నుండి 24 నెలలు వరకు బకాయి వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం సరైన కాదని వాపోయారు. బకాయి పడ్డ వేతనాల కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు అమలు చేసి టెండర్స్ విషయంలో హైకోర్టు తీర్పును అమలుచేసి 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుందన్నారు.జీవో ఎంఎస్ నెంబర్ 551లో గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు ఇపిఎఫ్ ఈఎస్ఐ అలాగే టెండర్ల విధానం అమలు చేయాలని స్పష్టంగా తెలియజేస్తున్నప్పటికీ ఇందులో కార్మికులను బలి పశువులను చేసే టెండర్లు తప్ప కార్మికులకు ఉపయోగపడే గుర్తింపు కార్డులు కనీస వేతనాలు వంటి కార్యక్రమాలు నేటి వరకు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జియో నెంబర్ 132 జారీ చేసిందని ఈ జీవోలన్నీ కాగితలకే పరిమితం అయ్యాయి తప్ప ఏఒక్కటి అమలు కాలేదన్నారు.2023 సంవత్సరంలో హైకోర్టు తీర్పు ఇచ్చిన ప్రభుత్వం ఆ దిశగా ఆదేశాలు ఇవ్వడం లేదని కరోనా మహమ్మరి కాలంలో గ్రామవంచాయతీ కార్మికులు ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారని ఆయన గుర్తు చేశారు. కోవిడ్ మహామారి కాలంలో చనిపోయిన మునిసిపల్ కార్మికులకు సుమారు 170 మంది బలి అయ్యారని వారికినేటి వరకు చిల్లిగావ్వ కూడా చెల్లించలేదని ఇటువంటి పరిస్థితుల్లో గ్రీన్ అంబాసిడర్లకు మున్సిపల్ కార్మికులకు పంచాయతీ కార్మికులకు వారి న్యాయమైన డిమాండ్ తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా ముగిసిన శ్రీ ప్రకాష్ 47వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల 47వ వ్యవస్థావక దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. శ్రీ ప్రకాష్ తుని, పాయకరావుపేట, అన్నవరం, పెద్దాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం విద్యార్థుల కు ఏర్పాటు చేసిన గాతా రహే మేరా దిల్ పాటల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హంగేరి దేశం నుండి ప్రముఖ పఖ్వాజ్ విద్వాంసులు, బలాజ్స్ విరాగ్, టి.ఇ. రాణి న్యాయ నిర్ణేత గా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో అంతర్జాతీయ యోగా గురువు వబ్బులరెడ్డి దుర్గా ప్రసాద్ ని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అధినేత సి. హెచ్. వి.కె. నరసింహారావు మరియు సంయుక్త కార్యదర్శి సి.హెచ్ విజయ్ ప్రకాష్ యోగా ద్వారా సమాజానికి ఆయన చేసిన విశేష సేవలకు గాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి ప్రముఖ పఖ్వాజ్ విద్వాంసులు బలాజ్స్ విరాగ్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో రకాల సంగీతాలు ఉన్నా భారతీయ సంగీతం వైవిధ్యమైనదని, అందుకే భారతీయ సంగీతం పట్ల మక్కువ కలిగి పాత శైలి పఖ్వాజ్ సంగీతం యొక్క మాధుర్యాన్ని, ఉనికిని పరిరక్షించడానికి, రాబోయే తరాల వారికి మక్కువ కలిగేలా ప్రదర్శనలు ఇస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేతలు సిహెచ్ వి కే నరసింహారావు, సి.హెచ్ విజయ్ ప్రకాష్ ముఖ్య అతిథులకు జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, కన్వీనర్ సీతారాణి, ఏ.పి.వి.ఎస్.సి సభ్యుడు సోనీవుడ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - భీమిలి : ఇటీవల ప్రమాదానికి గురి అయి మరణించిన ఉపాధ్యా యురాలు శ్రీమతి చెలికాని వెంకట సంధ్యా రమణి కుటుంబాన్ని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిరంజీవి రావు, భీమునిపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు గారు చిట్టివలస, కొత్తపేటలో ఉన్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆ కుటుంబానికి అండగా ఉంటామని, ఎటువంటి అవసరం ఉన్నా మాకు తెలియజేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్, ఒకటో వార్డు ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు, రెండో వార్డు వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ గణేష్, చిలక నర్సింగరావు,పిల్ల రాజేష్, గిడుతూరి శ్రీనివాసరావు, మద్దిల సుబ్బారావు, తమ్మిన సూర్య ప్రకాష్, వందిరి నాని బాబు, దండి వెంకటేష్, అవనాపు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

ఆదివారం 20, ఆగస్టు, 2023

విద్యార్థుల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టండి : ఐటిడిఏ పీఓ గనోరే

విశాలాంధ్ర ... దేవీపట్నం/ రంపచోడవరం : బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో జాయిన్ చేసుకొనే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే ఆదేశించాట. శనివారం స్థానిక ఐటీడీఏ సమావేశ హాలులో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్తో. ఏటీడబ్ల్యులతో. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో. అన్ని మండలాలకు సంబంధించిన గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లతో బడి బయట ఉన్న పిల్లలను స్కూల్లో జాయిన్ చేయుటకు. విద్యార్థులకు ఆధార్ అప్డేట్ చేయు టకు. విద్యార్థులకు నిబంధన ప్రకారం సిలబస్ పూర్తి చేయుటకు తదితర అంశాలపై ప్రాజెక్ట్ అధికారి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే ఏజెన్సీలోని గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలలు. మండల పరిషత్ పాఠశాలలు. గిరిజన ప్రైమరీ స్కూల్లో బడి బయట ఉన్న విద్యార్థు లందరినీ గుర్తించి సంబంధిత పాఠ శాలలో జాయిన్ చేయుటకు ముందుగా రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఒక్కొక్క గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ల పరిధిలో ఎంతెంతమంది బడి బయట విద్యార్థులు ఉన్నది ఇప్పటివరకు ఎంత మందిని స్కూల్లోకి తీసుకువచ్చి జాయిన్ చేసి రిజిస్ట్రేషన్ చేసింది గ్రామ సచివాలయాల వారిగా ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఏజెన్సీలోని అన్ని పాఠశాలలో విద్యార్థులందరికీ ఆధార్ కార్డులు ఉన్నది లేనిది తెలుసుకొని ఆధార్ కార్డు లేనివారిని వెంటనే ఐటీడీఏ ద్వారా ఏర్పాటుచేసిన ఆధార్ సెంటర్లోకి తీసుకొని వెళ్లి ఆధార్ అప్డేట్ చేయించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్ పరిధిలో ఎన్ని స్కూల్స్ ఉన్నవి ఆయన ఆరా తీశారు అదే విధంగా వివిధ పాఠశాలలకు సంబంధించిన సమస్యలను తెలుసుకునే విధంగా ఎక్కువగా పాఠశాలల పర్య వేక్షించాలని వెల్ఫేర్ అసిస్టెంట్లను ప్రాజెక్టు అధికారి ఆదేశించారు. ప్రతి పాఠశాలకు ఎన్నిసార్లు వెల్ఫేర్ అసిస్టెంట్లు పర్యవేక్షించు చున్నది ఒక రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని సచివాలయాలకు ఫైబర్ నెట్ పని చేయుచున్నది లేనిది ఆయన ఆరా తీశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందరికీ జగనన్న విద్యా కిట్లు అందజేసింది లేదు తెలుసుకొని ఇంకా ఎంతమందికి కిట్లు రావాల్సి ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని మధ్యాహ్నం భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఏవి ఆహార పదార్థాలు పెట్టు చున్నది ఆయన ఆరా తీశారు. నెలలో మహిళా పోలీసులు ఎన్ని పాఠశాలల పరివేక్షించు చున్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని ఆశ్రమం పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం లెసన్ ప్లాన్ కొరకు ఉపాధ్యాయులతో ఎన్నిసార్లు సమావేశాలు నిర్వహించు చున్నది ప్రధాన ఉపాధ్యాయులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యే రీతిలో చెప్పే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులకు సిలబస్ అనేది చాలా ముఖ్యమైందని తప్పులు లేకుండా ఉపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించిన సిలబస్ పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ఎక్కడైనా చైల్డ్ మ్యారేజ్ నిర్వహించుచున్న వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు ఉపాధ్యాయులు. వెల్ఫేర్ అసిస్టెంట్లు తెలియజేయాలని ఆయన అన్నారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలకు వచ్చే నిత్యవసర సరుకులు క్వాలిటీ గలవి తీసుకోవాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు సిబ్బంది పాఠశా లల నుండి బయటికి వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేసి బయటకు వెళ్లాలని అదేవిధంగా స్కూల్ టైంలో విద్యార్థుల తల్లిదండ్రులను గాని ఇతరులను గాని అనుమతి లేకుండా పాఠశాలలో లోపలికి అనుమతించరాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఏటి డబ్ల్యూఓలు రామ తులసి. హాసిని. శాంతి. డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయ సూపర్డెంట్ బి కిషోర్. ప్రధానో పాధ్యా యులు. అన్ని మండలాలకు సంబం ధించిన గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు. శ్రీనివాసరావు. ఆర్ వెంకటేశ్వరరావు. చక్రధర్ పాల్గొన్నారు.

వాతావరణ మార్పుల దృష్ట్యా ప్రభలే వ్యాదుల పట్ల అప్రమత్తత అవసరం

ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రుక్మిణి

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో ఎప్పటికప్పుడు మారుతున్న వాతావరణ మార్పుల దృష్ట్యా ప్రభలుతున్న వ్యాధుల పట్ల మన్య ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రుక్మిణి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ శీతల వాతావరణానికి ప్రసిద్ధి గాంచిన మన్య ప్రాంతంలో నేడు బిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దీనికి తోడు పెరిగిన జనాభాకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మురుగు కాలువల ఏర్పాటు తదితర అంశాల కారణంగా గ్రామంలో దోమలు వృద్ధి చెందడంతో దోమ కారక వ్యాధులు విజృంభిస్తున్నా యన్నారు. వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించేందుకు తమ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 30 పడకలు ఉన్న ఆసుపత్రిలో రోగుల తాకిడి అధికంగా ఉండడం వలన వచ్చిన ప్రతి ఒక్కరికి వైద్యం అందించాలన్నదే లక్ష్యంగా వైద్యులు, వైద్య సిబ్బంది పనిచేస్తున్నామన్నారు. ఒకే పడక పై ఇద్దరిని పడుకోబెట్టి వైద్యం అందిస్తున్నామని పలు పత్రికలలో వచ్చిన విషయం వాస్తవమన్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే ఉన్న పడకలను వినియోగించి అందరికీ వైద్యం అందిస్తున్నామన్నారు. పడకలు లేవన్న కారణంతో రోగులను ఇబ్బంది పెట్టలేము కదా, అని ఆమె ప్రశ్నించారు. వైద్యులకు సరిపడా గదులు, రోగులకు సరిపడా పడకలు లేవన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే అన్నారు. పడకలు సరిపోవటం లేదన్న కారణంతో ప్రతి ఒక్కరిని ఇబ్బంది పెట్టడం తమ అభిమతం కాదన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయవలసిన పాత్రికేయులే సమస్యను అర్థం చేసుకోకపోవడం బాధ కలిగిస్తుందన్నారు. వైద్య వృత్తిని చేపట్టిందే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నదే తమ లక్ష్యమని, తమ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

బిల్లు చెల్లించక సచివాలయానికి ఇంటర్నెట్ కట్

విశాలాంధ్ర - జీకేవీధి : జీకేవీధి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయానికి ఇంటర్నెట్ కట్ అయింది. బిల్లు చెల్లించక పోవడంతో ఏపి ఫైబర్ నెట్ సిబ్బంది కనెక్షన్ తొలగించారు. దీంతో వివిధ రకాల ధృవపత్రాల జారీ ఆగిపోయింది. జికేవీధి గ్రామ సచివాలయంలో ఇంటర్నెట్ సేవల కోసం ఏపి ఫైబర్ సేవలను వినియోగిస్తున్నారు. గతంలో సేవలు వినియోగించుకున్న తర్వాత నెలవారీ బిల్లులు వచ్చేవి. ఇప్పుడు ప్రీ పెయిడ్గా మార్చడంతో ముందుగా బిల్లు చెల్లించాలి. కానీ సచివాలయ ఉద్యోగులు బిల్లు చెల్లించక పోవడంతో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. ఫలితంగా కుల, ఆదాయ, ఇతర ధృవీకరణ పత్రాలు జారీ నిలిచిపోయింది. దీంతో ఆయా ధృవపత్రాల కోసం వస్తున్న గిరిజనులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.

రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ప్లాన్పై ఏపీఈఆర్సీ విచారణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో లోడ్ ఫోర్ కాస్ట్, రిసోర్స్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్, స్టేట్ ఎలక్ట్రిసిటీ ప్లాన్ లకు సంబంధించిన 5వ 6వ కంట్రోల్ పీరియడ్ పై శనివారం విచారణ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశాన్ని ఏపీఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి, సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి వెంకట్రామరెడ్డి ల ఆధ్వర్యంలో విశాఖలో నూతనంగా ప్రారంభించబడిన ఏపీఈఆర్సీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ప్రణాళిక పైన, రానున్న పదేళ్లలో రాష్ట్ర విద్యుత్ రంగంలో చోటుచేసుకునే మార్పులు, పెట్టుబడుల అవకాశాలపై ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ (ఏపీ ట్రాన్స్కో), ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసిఎల్, ఏపీఎస్పీడీసిఎల్, ఏపీసిపీడీసిఎల్)లు ఏపీఈఆర్సీకి సమర్పించిన నివేదికలపై విచారణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి, మిగిలిన విద్యుత్ సంస్థల అధికారులు ప్రత్యక్షంగా పాల్గొనగా, శివకుమార్, శ్రీకుమార్, సిపిఎమ్ నేత బాబురావు, సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాలరావు వంటి అభ్యంతరదారులు వర్చువల్ గా పాల్గొని వారి అభిప్రాయాలను కమిషన్ కి తెలియచేసారు. ఈ విచారణ కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికపై ఏపీఈఆర్సీ తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు.

6 ఓట్ల మెజార్టీతో వార్డు సభ్యునిగా మేడిశెట్టి నూకరాజు ఎన్నిక

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం గ్రామ పంచాయతీ 8వ వార్డు ఉప ఎన్నిక శనివారం జరిగింది. ఈ ఎన్నికలో బత్తిన నాగేశ్వరరావు, మేడిశెట్టి నూకరాజు పోటీలో నిలబడగా మేడిశెట్టి నూకరాజు బత్తిన నాగేశ్వరరావుపై 6 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 261 ఓట్లకుగాను 184ఓట్లు పోలవ్వగా మేడిశెట్టి నూకరాజుకు 90ఓట్లు, బత్తిన నాగేశ్వరరావు 84ఓట్లు పోలయ్యాయి. 10ఓట్లు చెల్లుబాటు కాలేదు. దీంతో 6ఓట్ల మెజార్టీతో వైసీపీ మద్దతు దారుడు మేడిశెట్టి నూకరాజు గెలుపొందినట్లుగా ఆర్ఓ బి.దీపిక వెల్లడించారు. నూకరాజుకు వార్డు సభ్యుడుగా ఎన్నికైనట్లు నియామకపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సాంబశివ రావు, ఇన్ఛార్జి ఇఓపీఆర్డి వై.సత్యనారాయణ, పిఓ డి.సత్యనారాయణ, ఏపిఓ రామకోటి, శివశంకర్ పాల్గొన్నారు.

సమాజంలో సఫాయి కార్మికులు గౌరవంగా జీవించాలి

జాతీయ కమిషన్ సఫాయి కర్మ చారి సభ్యులు డాక్టర్ పీపీ వావా

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఎంఎస్ యాక్ట్ 2013 అమలు చేయాలని, సఫాయి కర్మచారుల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను అధ్యయనం చేసి వారు సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కల్పించాలని కమిషన్ సభ్యులు స్టేట్ -సెక్రటరీ డాక్టర్ పీపీ వావా అన్నారు. కమిషన్ సభ్యులు శనివారం విశాఖలో పర్యటించారు. అనంతరం జీవీఎంసీ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మాన్యువల్ స్కావెంజింగ్ ను అంతం చేయగలదని తెలిపారు. అంతే కాకుండా మురుగునీటి కార్మికుల ప్రాణాలను కాపాడు తుందన్నారు. ఎంఎస్ యాక్ట్ 2013 లో ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో కమిషన్ గట్టి ప్రయత్నం చేస్తోందని తెలిపారు. రాష్ట్రాలు, మున్సిపాలిటీలు, ఓడరేవుల అధికారులు, వివిధ సంఘాలు, జిల్లా అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. పునరావాస చట్టం 2013 డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తేవడంతో మనుషులంతా ఒక్కటే అనే భావన పెరిగిందని, మాన్యువల్ స్కావెంజర్ల పునరావాసం మరియు ప్రత్యామ్నాయాన్ని కూడా చట్టం అందిస్తుందని అన్నారు. నిర్ణీత గడువులోగా వారికి ఉపాధి అవకా శాలు కల్పించడమే కాకుండా వారికీ విద్య వైద్య ఆరోగ్య రంగాలలో సహకారం అందించాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు పునరా వాసం కల్పించడమే కాకుండా గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యామ్నాయ వృత్తుల్లో మాన్యువల్ స్కావెంజర్స్ కు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇప్పటికి ఇంకా మురుగు కాలువలను మాన్యువల్ గా శుభ్రపరచడంలో పనిచేసే కార్మికుల ఆరోగ్యం మరియు భద్రత, ఈ ఎస్ఐ, పిఎఫ్ లాంటివి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అత్యంత ప్రమాదకరమైన మురుగు కాలువల మరియు సెప్టిక్ ట్యాంకులను మాన్యువల్ క్లీనింగ్ ను నిలిపివేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయో గించడం మరియు దానికి సంబంధించిన విషయాలపై అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ విధంగా చర్యలు చేపడుతున్న జిల్లా యంత్రాగాన్ని అయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లికార్జున, జీవీఎంసీ కమీషనర్ సాయి కాంత్ వర్మ, డిసిపి విద్యాసాగర్ నాయుడు, జిల్లా అధికారులు, కార్మిక సంఘాలు, పారిశుద్ధ్య కార్మికులు. పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడికి అభినందన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సిపిఐ రాష్ట్రవ్యాప్త బస్సు యాత్రలో భాగంగా శనివారం స్థానిక రోటరీ కళ్యాణమండపంలో జరిగిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుపై జరిగిన సదస్సు ప్రారంభంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా నాట్య మండలి కళాకారుడు రమణ ఆలపించిన పాటను అక్కడే ఉన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, మాజీ మంత్రి టిడిపి నాయకులు బండారు సత్యనారాయణమూర్తిలు అభినందించి సాలువ వేసి సత్కరించారు.

ఉపాధి హామీ పనులపై గ్రామ సభ

విశాలాంధ్ర - చీడికాద : మండలంలోని వరహాపురం గ్రామంలో గత ఏడాది జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు పై ఉపాధి పథకం సోషల్ ఆడిట్ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ వి సూర్యనారాయణ శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు పై జరిగిన అవకతవకలు పేమెంట్లు యితర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధర్మిమిశెట్టి స్వాతి సర్పంచ్ గొల్లవిల్లి చిన్నమ్ములు పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు దర్మిశెట్టి కొండబాబు సిబ్బంది గురుమూర్తి పాత్రుడు శుభలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విజ్ఞాన మండలి యాదవ సంఘం నూతన పాలక వర్గ సభ్యులకు అభినందనలు

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కా పురం యాదవ వీధి శ్రీ విజ్ఞాన మండలి యాదవ సంఘం నూతన పాలక వర్గ సభ్యులను వైయస్సార్సీపి పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ అభినందించారు. ఆనంద్ కుమార్ క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం జరిగిన అభినందన కార క్రమంలో యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు వరుకుటి రాజు. అధ్యక్షులు నూనెల నాయుడు కార్యదర్శి శెట్టి శివకుమార్ తదితర పాలకవర్గ సభ్యులను ఆనంద్ కుమార్ అభినందించి సంఘం అభివృద్ధికి సంఘ సభ్యుల సంక్షేమానికి నిరంతరం శ్రమించాలని ఆకాంక్షించారు. అనంతరం సంఘ ప్రతినిధులు సభ్యులు ఆనందకుమార్ను సాల్వతో సత్కరించి జ్ఞాపిగా అందించారు.

యుజీడి కార్మికుల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కేంద్ర ప్రభుత్వ సఫారీ కర్మ చారి కమేషన్ సభ్యులు పి.పి వావా, జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ మీద డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ శానిటేషన్ ఉద్యోగుల వివిధ సమస్యల తో పాటు జీవీఎంసీలో మలినాలను ఎత్తుతూ నగరాన్ని శుభ్రంగా ఉంచే వృత్తి నే జీవన ఆధారంగా బ్రతుకుతు గత అనేక సంవత్సరాలుగా ఉద్యోగం చేసి రిటైర్ అయి పోయిన ఎస్సీ రెల్లి కులస్తుల పిల్లలకు ఖాళీగా ఉండే పబ్లికల్ శానిటేషన్ పనులలో మొదటి ప్రాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులు పడాల రమణ వినతి పత్రం సమర్పించి రు ఏఐటియుసి నాయకులు కే.సత్యనారాయణ, బంగారు సింహాచలం, కిలారి శివ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

'గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5, జెడ్ ఫోల్డ్ 5 విక్రయాలు ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : శామ్సంగ్ 'మేడ్ ఇన్ ఇండియా' ఫోల్డబుల్ స్మార్ట్ఫోన్లు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5, జెడ్ ఫోల్డ్ 5 , నేటి నుంచి విక్రయాలు ప్రారంభం అయ్యాయి. గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5, తన సరికొత్త ఫ్లెక్స్ విండోతో అల్టిమేట్ పాకెట్ చేయదగిన సెల్ఫ్-ఎక్స్ప్రెషన్ పరికరం కాగా, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 5 అనేది పెద్ద స్క్రీన్తో అల్టిమేట్ పవర్హౌస్గా వినియోగదారులకు సాటిలేని ఫోల్డబుల్ అనుభవాలను అందిస్తుంది. ఇప్పుడు గెలాక్సీ జిప్ ఫోల్డ్ 5 మరియు గెలాక్సీ జిప్ ఫోల్డ్ 5 రెండింటికీ భారతదేశంలో చక్కని డిమాండ్ను చూశాయి. మొదటి 28 గంటల్లో లో 100,000 మంది వినియోగదారులు స్మార్ట్ఫోన్లను ముందస్తుగా బుక్ చేసుకున్నారు. శామ్సంగ్ ఐదవ తరం ఫోల్డబుల్ స్మార్ట్ఫోన్లకు దృఢమైన డిమాండ్ అనేది ఈ కేటగిరీలో భారతీయ వినియోగదారుల పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

ఓటర్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు

విశాలాంధ్ర - మాకవరపాలెం : ఓటర్ల సర్వేను పారదర్శకంగా చేపట్టాలని మాకవరపాలెం తహశీల్దార్ ప్రసాదరావు అన్నారు. శనివారం భీమబోయినపాలెం, రాచపల్లి, రామన్నపాలెంలో జరుగుతున్న ఓటర్ల సర్వేను పరిశీలించారు. బూత్ నెంబర్లు 243, 244, 245, 246, ఓటరు వెరిఫికేషన్ చేస్తుండగా ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలని, ఓటర్ చేర్పులు తొలగింపులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈయన వెంట వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో రైతుల ఆర్థిక అభివృద్ధి

జిల్లా వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్విజయ్

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : గిరిజన వ్యవసాయ రైతులు వివిధ రకాల పంటల సాగుతో ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వ పథకాలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అల్లూరి జిల్లా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్, విజయ్ కుమార్ లు అభిప్రాయపడ్డారు. 2023 ఏడాదికి సంబంధించి మండలంలోని గిరిజన వ్యవసాయ రైతులకు సంబంధించి ఇ క్రాప్ పంటల నమోదు ప్రక్రియ తీరు తెన్నులను పరిశీలించేందుకు గాను శనివారం దుంబ్రిగుడ మండలాన్ని సందర్శించిన ఆయా అధికారులు ఇక్కడి మండల పరిధిలోగల అరమ గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు గిరిజన వ్యవసాయ రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ రైతుల ఆర్థిక అభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పరంగా ఆదుకునేందుకు అమలు ప్రవేశపెడుతున్న పథకాలను అందిపుచ్చుకునే తద్వారా ఆర్థిక పురోగతిని సాధించాలని గ్రామ వ్యవసాయ రైతులకు సూచించారు. అలాగే ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు అవసరమైన ఎరువులు విత్తనాలను రాయితీపై పంపిణీ చేస్తున్న ఆయా సరుకులను రైతు భరోసా కేంద్రాల ద్వారా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ నీలవేణి, అగ్రికల్చర్ అసిస్టెంట్ నీలకంఠం ఆ గ్రామ గిరిజన వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

మన్యంలో మార్పు మొదలైంది..ఉప పోరులో తెదేపా జయభేరి

చింతపల్లి, కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యులు తెదేపా కైవసం

విశాలాంధ్ర - చింతపల్లి : మన్యంలో మార్పు మొదలైంది. శనివారం జరిగిన ఉత్కంఠ భరితంగా జరిగిన ఉప పోరు లో పంచాయతీ వార్డు సభ్యులను తెదేపా దక్కించుకుంది. చింతపల్లి 4వ వార్డుతోపాటు, కుడుముసారి 9వ వార్డులో జరిగిన ఉప ఎన్నికలకు సంబంధించి చింతపల్లి 4వ వార్డులో తెదేపా బలపరిచిన రీమల ఝాన్సీ రాణి తన సమీప వైకాపా బలపరిచిన అభ్యర్థి గుండారి విజయలక్ష్మి పై 52 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. 500 ఓట్లకు గాను 229 ఓట్లు పోలవగా తెదేపా అభ్యర్థి ఝాన్సీలక్ష్మికి 135, అధికార వైసీపీ అభ్యర్థి విజయలక్ష్మికి 83 ఓట్లు వచ్చాయి. చల్లని ఓట్లు 11 కాగా, 271 మంది ఓటర్లు ఓట్లు వేయలేదు. అదే విధంగా కుడుముసారి పంచాయతీ 9వ వార్డు తెదేపా బలపరిచిన అభ్యర్థి పాంగి నీలావతి సమీప వైకాపా బలపరిచిన అభ్యర్థి కొర్ర శాంతి కుమారి పై 7 ఓట్ల తేడాతో విజయం సాధించింది. ఈ వార్డుకు సంబంధించి 156 ఓట్లకు గాను 94 ఓట్లు పోలయ్యాయి. తెదేపా అభ్యర్థి నీలావతికి 48 ఓట్లు దక్కించుకోగా, అధికార వైకాపా అభ్యర్థి శాంతి కుమారికి 41 ఓట్లు పోలయ్యాయి. ఐదు ఓట్లు చెల్లనివి కాగా, 62 మంది ఓటు హక్కు వినియోగించుకోలేదు. వీరి విజయంతో తెదేపా శ్రేణులలో ఉత్సాహం ఉరకలేసింది. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ వైకాపా నిరంకుశ, నియంతృత్వ విధానాలకు ఈ విజయం చెంప పెట్టన్నారు. అధికార వైకాపాకు ఇప్పటి నుంచి పతనం ప్రారంభమైందని వారు జోష్యం చెప్పారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ఈ విజయం శుభ సంకేతమన్నారు. శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించేందుకు ఈ పరిణామం శుభ సూచకమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ రెండు వార్డుల తెదేపా అభ్యర్థులు విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయం సాధించిన చింతపల్లి నాలుగవ వార్డు సభ్యురాలు ఝాన్సీ రాణితో పాటు తెదేపా అరకు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి, మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, ఆంద్రాబు లక్ష్మణ్, చింతపల్లి పట్టణ అధ్యక్షులు రీమల ఆనంద్, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ ఖాసిం వల్లి, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అరడ వీరబాబు, శెట్టి నాగేశ్వరరావు, దూరి రామకృష్ణ, మహిళా నాయకురాలు, నంబారి సత్యవతి, కోరాబు స్వర్ణ, గొల్లోరి మంగు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన మంగ కుటుంబానికి వైకాపా అండ

వైయస్సార్ భీమా10 వేలు నగదు అందజేత

విశాలాంధ్ర - చింతపల్లి : అనారోగ్యంతో గత వారం రోజుల క్రితం మృతి చెందిన కిముదు మంగ కుటుంబానికి వైకాపా ప్రభుత్వం అండగా ఉంటుందని పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ గతవారం మృతి చెందిన మంగ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ద్వారా రూ.10వేల నగదును ఆ కుటుంబ సభ్యులకు ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజుతో కలిసి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు లోవరాజు లు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో మంగ మరణించడం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా బీమా సదుపాయం అందజేయడం ఆర్థిక చేయూత అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ శైలజ, మాజీ ఎంపీపీ ఉల్లి లక్ష్మయ్య గ్రామస్తులు నక్క రామకృష్ణ, నక్క అప్పారావు, చింతల మహేష్, కోసూరు లక్ష్మణ్, బురిటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - జి మాడుగుల : ప్రపంచ ఫోటో గ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా జి.మాడుగుల మండలం శ్రీ మత్స్యమడుగులమ్మ ఫోటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, గర్భిణీలకు, బాలింతలకు, అలాగే మండల కేంద్రంలో కొంతమంది యాచకులకు మండల ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో పాలు, రొట్టెలు, పండ్లు ను డాక్టర్ రవిచంద్రశేఖర్ చేతుల మీదగా పంపిణీ చేశారు. అలాగే ఈ సందర్భంగా రెయిన్బో డిజిటల్ నారాయణ రాజు బాలింతలకు, గర్భిణులకు కొంత ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి చంద్రశేఖర్ మండల ఫోటోగ్రాఫర్లు ప్రెసిడెంట్ జాన్ రాజ్, సతీష్, కెవి ఎస్ఎస్వి.ప్రసాద్, మత్స్యరాస నారాయణరాజు, చిట్టిబాబు, రాము, వాసు బాయ్, సింహాచలం, రాజా, నారి, అభి, పవన్, కృష్ణ, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

మెట్రో పోలిటన్ సెషన్స్ జడ్జి ఎస్.శ్రీదేవి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రజలందరూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పై అవగాహన కలిగి ఉండాలని మెట్రో పోలిటన్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీదేవి అన్నారు. శనివారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో వినియోగదారుల మండలి న్యాయమూర్తి గేదెల వెంకటేశ్వరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు . దీనికి ముఖ్య అతిథిగా విశాఖ మెట్రో పోలిటన్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ చట్టం అమలుకు ఎల్లప్పుడు కృషి చేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులను చైతన్య పరిచేలా వారి హక్కుల గురించి తెలియజేసారు. పోలీస్ శాఖ వారికి జారీ చేసిన వారెంట్లను సక్రమంగా అమలు పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనితో పాటు వినియోగదారుల మండలికి పోలీస్ శాఖ నుండి లైసనింగ్ అధికారిని నియమించడానికి కృషి చేస్తామన్నారు. సెయింట్ జోసెఫ్ కళాశాల డిగ్రీ విద్యార్థులు గ్రామీణ, గిరిజన, పట్టణ ప్రాంతాల్లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పై సర్వే నిర్వహించి రిపోర్టు అందజేసారు. మెట్రో పోలిటన్ సెషన్స్ జడ్జి చేతుల మీదుగా విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికేట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి చైర్మన్ తనుజ రెడ్డి, మెంబర్లు కె.రమణబాబు, వి.విజయదుర్గ, వి.కృష్ణమూర్తి, వినియోగదారుల సంఘం చైర్మన్ మద్రి సత్యనారాయణ,జిల్లా సివిల్ సప్లై అధికారి సూర్యప్రకాష్ రావు, సీనియర్ న్యాయవాదులు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థల ప్రతినిధులు, సేవా సంస్థల కార్యకర్తలు, వినియోగదారుల మండలి సిబ్బంది పాల్గొన్నారు.

ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకా కార్యక్రమం పరిశీలన

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల మండలంలోని వీరవిల్లి అగ్రహారం, చింతలూరు గ్రామాల పరిధిలో జరిగే ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని మాడుగుల ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం గొట్టివాడ అగ్రహారం రైతు భరోసా కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇటీవల పంపిణీ చేసిన మందుల యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు నమోదు చేసిన రికార్డులు పరిశీలించారు. ఇందులో భాగంగా రైతు భరోసా కేంద్రం పరిధిలో గల అన్ని పశువులకు ముద్ద చర్మ వ్యాధి రాకుండా టీకాలు వేయాలని సూచించారు. ఈ నెల 31 వరకు ఈ టీకాల కార్యక్రమం జరుగుతుందని పాడి రైతులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఇప్పటివరకు ఎన్ని పశువులకు టీకాలు వేసినది పశు వైద్య సహాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు ఆశ, మోది నాయుడు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతభత్యాలు పెంచాలి

విశాలాంధ్ర - రావికమతం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉపాధి హామీలో పథకంలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతభత్యాలు పెంచాలని రావికమతం మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవ అధ్యక్షులు కవగుంట సర్పంచ్ వరహాలు కోరారు. రాష్ట్రంలో అనేక మంది చిరు ఉద్యోగులకు సైతం జీతభత్యాలు, ఉద్యోగ భద్రత కల్పించి వారి వద్ద ప్రభుత్వం మన్ననలు పొందిన విషయం తెలిసిందేనన్నారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవ అధ్యక్షుడు దాసరి వరహాలు మండల యూనియన్ అధ్యక్షుడు గట్ రెడ్డి గణేష్, కార్యదర్శి శ్రీను తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక రకాలుగా పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆదుకున్న పరిస్థితిని చూస్తున్నావ న్నాము. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశ, వెలుగు పారిశుద్ధ్య కార్మికులకు తదితర చిరు ఉద్యోగులకు సైతం జీతాలు పెంచిన పరిస్థితి చూసామన్నారు. ఉన్నత స్థాయి ఉద్యోగుల కూడా జీతభత్యాలు పెంచిన పెంచి వారి డిమాండ్లను పరిష్కరించిన పరిస్థితి మేము చూస్తున్నా మన్నారు. అయితే గత నాలుగేళ్ల నుంచి ఉపాధి హామీలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఒక్క రూపాయి జీతం కూడా పెంచకపోవడం పట్ల ఫీల్డ్ అసిస్టెంట్లు పరుగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో నాలుగేళ్ల క్రితం పెంచిన జీతంతో మాత్రమే పని చేస్తున్నామని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కనీసం ఒక్క రూపాయి కూడా పెంచకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకమై క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ ఉపాధి పని కల్పించి వలసల నివారణకు ఎంతో తోడ్పడు తున్నారన్నారు. ఒక్క ఉపాధి హామీ పథకం ద్వారానే గ్రామాల అభివృద్ధి అటువంటి పథకంలో పనిచేస్తున్న తమను చిన్నచూపు చూడడం ప్రభుత్వానికి తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించి ప్రకటించారు. అందులో ఉపాధి హామీ పథకం సిబ్బంది లేకపోవడం చాలా దారుణం అన్నారు. గత 15 ఏళ్లగా తమ యొక్క జీవితాన్ని ఈ ఉద్యోగానికి, ఈ పథకానికి అంకితం చేసామన్నారు. ఈ రోజు ఈ ఉద్యోగం కాదని, వేరే ఉద్యోగానికి వెళ్ళటానికి కూడా వయసు పెరిగిపోవడం వలన రెండిటికీ చెడ్డ రేవడిగా తమ బ్రతుకులు మారాయని అంటున్నారు. ఇన్ని ఏళ్లపాటు పనిచేసుకున్న తమకు ఉద్యోగ భద్రత లేకపోగా కనీసం పనికి కనీస వేతనం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ చేత గొడ్డు సేకరి పనులు ఎన్నో చేయించు కుంటూ అధికారుల, ప్రభుత్వ ఒత్తిడికి గురి అవుతున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చే 8 వేల రూపాయలతో తమ కుటుంబాన్ని ఏ విధంగా పోషించుకోగలమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన ఉద్యోగుల వలె తమను కూడా గుర్తించాలని వారికి కల్పించే సదుపాయాలను మాకు కూడా ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతభత్యాలు పెంచాలని కోరారు. ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేయకుంటే గ్రామంలో ఏ ఒక్కరికి ఉపాధి దొరికే పరిస్థితి ఉండదన్నారు. తాము ఏనాడు కూడా రోడ్డుకెక్కి ధర్నాలు గాని, దీక్షలు గాని, నినాదాలు కానీ, ప్రభుత్వంపై వ్యతిరేకంగా కూడా తాము పనిచేయలేదు అన్నారు. ప్రభుత్వ అప్పగించిన ప్రతి పనిని బాధ్యతాయుతంగా పని చేస్తున్నా మన్నారు. అటువంటి తమను చిన్న చూపు చూడడం తగదన్నారు. క్షేత్రస్థాయిలో తాము కష్టపడి పని చేసిన ప్రగతిని మాత్రమే ప్రభుత్వానికి చూపించు కోవడం జరుగు తుందన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావడంలో తమ యొక్క కష్టం ఎంతో ఉందన్నారు. జిల్లాలో రావికమతం మండలం ఉపాధి హామీ ప్రగతిలో ఎప్పుడు ముందంజలో ఉండడానికి గల కారణం క్షేత్రస్థాయిలో పని చేస్తున్న తామేనని తెలిపారు. క్షేత్రస్థాయిలో పొలాలు, డొంకలో తుప్పల్లో పని చేస్తున్నప్పుడు అనేకమంది ఫీల్డ్ అసిస్టెంట్లు సర్పాలకు గురై చనిపోయిన పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. అటువంటి వారి కుటుంబాలను ఆదుకో వడానికి ప్రభుత్వ పరంగా కనీసం ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వంలో పని చేస్తున్న పాలకులు, అధికారులు మంచి మనసుతో ఆలోచన చేసి తమకు ఉద్యోగ భద్రత, పనికి తగ్గ వేతనాలు, ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగులకు మంచి చేస్తున్నప్పుడు మమ్మల్ని కూడా గుర్తించి తమకు జీతాలు పెంపు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.

బుల్లయ్య కళాశాలలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల లో రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ వారితో కలిసి సంయుక్తంగా శనివారం బుల్లయ్య కళాశాలలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్విఫ్ట్ వేవ్ టెక్నాలజీస్ స్పాన్సర్ చేసింది. బ్లాక్ 8 సెమినార్ హాల్‌లో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డిగ్రీ, పీజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ అధికారులు తమ భాగస్వామ్యాన్ని, సహకారాన్ని అభినందించారు. డాక్టర్ జి మధు కుమార్, సెక్రటరీ కరస్పాండెంట్ విద్యార్థులందరినీ అభినందించారు. రక్తదానం పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులంతా పెద్దద ఎత్తున రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

జాజిగెడ్డ ఆయకట్టు నిర్మాణానికి నిధుల మంజూరు కోసం ఎంపికి వినతి

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తాడపాల తుటిపాల మధ్యలో గల జాజిగెడ్డ అయకట్టు నిర్మా ణానికి, అలాగే బూరుగుపాలెం కైలాసవాటిక నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని అనకాపల్లి ఎంపి భీశెట్టి సత్యవతిని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ శనివారం వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంపి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వైయస్సార్ భీమా అందజేత

విశాలాంధ్ర - జికేవీధి : జికేవీధి మండలం లక్కవరపుపేట పంచాయతీ పరిధిలో పెదకొండ గ్రామానికి చెందిన సిందేరో కొంబ్లు(43) కడుపు నొప్పి కారణంగా చనిపోయారు. ఈ మేరకు దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం వైయస్సార్ భీమా కింద లక్కవరపు పేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము, సచివాలయం సిబ్బంది వారి చేతుల మీదుగా మృతుని తండ్రికి పది వేల రూపాయిలు అందించారు.

కేఎఫ్‌సీ నుంచి ఆల్ చికెన్ డబుల్ డౌన్ బర్గర్

విశాలాంధ్ర- విశాఖ సిటీ:- కేఎఫ్‌సి తన లిమిటెడ్-ఎడిషన్ డబుల్ డౌన్ బర్గర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. చికెన్ ప్రేమికులు కలలు కనే విధంగా ఇదంతా బన్ బర్గర్ కాకుండా, చికెన్‌తో తయారైంది. కేఎఫ్‌సి డబుల్ డౌన్ బర్గర్‌లో రుచికరమైన సాస్‌లు (స్పైసీ మరియు క్రీమీ డైనమైట్ మయో మరియు శ్రీరాచా) మరియు మధ్యలో క్రంచీ వెజ్జీలతో కలిసి ఉన్న రెండు జ్యూసీ చికెన్ ఫిల్లెట్లు ఉంటాయి. రూ.239/- ధరతో, డబుల్ డౌన్ బర్గర్ ఇతర బర్గర్లతో పోల్చితే విభిన్నంగా ఉంటుంది. పరిమిత-ఎడిషన్ కేఎఫ్‌సి డబుల్ డౌన్ బర్గర్‌తో ఇది సరైన సమయమని, కేఎఫ్‌సి రెస్టారెంట్‌కి వెళ్లండి లేదా ఆఫర్ ఉన్నంత వరకు సరికొత్త యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయాలని సంస్థ ప్రతినిధి కోరారు.

మాతృమూర్తిని వదిలి వెళ్ళిన పుత్రుడు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం పూలు మార్కెట్ దగ్గర శనివారం అంబటి వలస గ్రామానికి చెందిన కొడుకు రాంబాబు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తన మాతృమూర్తి తన తల్లిని తీసుకొని వచ్చి ఒక రొట్టి ఇచ్చి మరల వస్తానని చెప్పి నమ్మించి వెళ్లిపోయిన ఘటన చోటుచేసుకుంది తర్వాత సమాచారం అందిన మేరకు పోలీస్ వారు చేరుకొని మతిస్థిమితం లేని వృద్ధురాలిని ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్చారు అయితే పూర్తి వివరాలు చెప్పలేక పోతుంది ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో విశాఖపట్నం కే జి హెచ్ కు తరలిస్తున్నామని తెలిపారు వృద్ధురాలు తాలూకా వారు ఎవరైనా వారు ఉంటే రావాలని ఈ పత్రికల ద్వారా పోలీసు వారు తెలియపరుస్తున్నారు.

ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని అల్లూరి సీతారామరాజు ఫోటో మరియు వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల ప్రెసిడెంట్ గొల్లోరి సన్యాసిరావు ఆర్గనైజేషన్ సెక్రటరీ కొర్ర బాబులాల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా మండల కేంద్రంలో నిర్వహించారు మండల కేంద్రంలోప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించిన అనంతరం సిహెచ్ సి వైద్య సేవలు పొందుతున్న రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు విక్రమ్ సురేష్ శ్రీనివాస్ భద్రం రామారావు ఆనంద్ రాము అనిల్ చంద్రశేఖర్ రమేష్ రాంబాబు శ్రీను సహదేవ్ దేవి నాయుడు పాల్గొన్నారు.

వృద్ధురాలుకి సీఎం రూ. 50 వేలు సాయం

విశాలాంధ్ర - కూనవరం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూనవరం పర్యటన సందర్భంగా కోతులగుట్ట వద్ద భీమవరం గ్రామానికి చెందిన పొన్నగంటి వీరమ్మ సీఎంను కలిసి అర్థించింది నాకు పిల్లలు లేరు నా భర్తకు కళ్ళు కనిపించవు అని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే జిల్లా కలెక్టర్ తో చెప్పి ఆ కుటుంబానికి 50వేల రూపాయలు తక్షణమే ఆర్థిక సహాయం అందజేయాలని సూచించారు. శనివారం వీరమ్మ ఎకౌంట్లో 50 వేల రూపాయలు జమ అయినట్లు చూచిరేవుల గూడెం వెల్ఫేర్ అసిస్టెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తెల్లం నిరోషా ఎంపీపీ పాయం రంగమ్మ జే సి ఎస్ మండల ఇన్చార్జి ఆవుల మర్యాద దాసు సచివాలయం కన్వీనర్ నోముల సత్యనారాయణ చిలకం లక్ష్మణరావు ఎలిపే రమేష్ బేతి ముత్తయ్య గోళ్ళ మధుబాబు విడియాల శ్రీనివాసరావు మునిగేల కుమార్ స్వామి మస్నూరి వెంకటాద్రి పుష్ప తదితరులు పాల్గొన్నారు.

టీడీపి అభ్యర్థి పలాసి శశి భూషణ్ నాయుడు 406 ఓట్లతో విజయం

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలోని శోభకోట, బారమసి పంచాయితీల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలు ప్రసాంతంగా జరిగింది. శోభకోటలో జరిగిన సర్పంచ్ ఎన్నికలకు టీడీపి అభ్యర్థి పలాసి శశి భూషణ్ నాయుడు 406ఓట్లతో విజయం సాదించాడు. వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిపై 84ఓట్ల మెజార్టీతో విజయం సాదించారు. ఓల్డా, మతం పంచాయితీల్లో వార్డు సభ్యులుగా కాందేలి సంతోష్ కుమార్, మతం రాములమ్మలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, బారమసిలో శనివారం జరిగిన ఎన్నికలకు బారబోయిని మహేశ్వరరావు విజయం సాదించిన ట్లు రిటర్నింగ్ అధికారి బాబు ప్రసాద్ తెలిపారు. శోభకోటలో జరిగిన ఎన్నికల సమయంలో జిల్లా ఎస్ పి తుహీన్ సిన్హా, ఏఎస్పి ధీరాజ్, ఐటీడీఏ పీవో అభిషేక్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎన్నికల సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్త లు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సిఐ సుధాకర్, ఎంపిడీవో వెంకటరావు, జోనల్ అధికారి ఎస్ సంజీవరావు, ఎస్ ఐ సతీష్, పాల్గొన్నారు.

48 లక్షలతో అనంతవరంలో అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని అనంతవరం గ్రామపంచాయతీలో 48 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని, ఎంపీపీ రాంబాబు అన్నారు. శనివారం ముందుగా ప్రధాన వీధిలో ఏర్పాటు చేసిన 22 లక్షలతో నాలుగు బోర్లు ఇంటింటి కొళాయిలకు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ప్రధాన వీధిలో కొళాయిని ప్రారంభించారు అనంతరం సుమారు ఆరు లక్షల వ్యయంతో నిర్మించిన ముస్లింల స్మశానవాటికను ప్రారంభించారు. ముస్లిం సోదరులు కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. అనంతవరం పంచాయతీ పరిధిలో ఉన్న మధుర గ్రామం గొల్లల పాలెం లో లక్ష రూపాయల వ్యయంతో బోర్లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. 19 లక్షలతో అనంతవరంలో ప్రధాన వీధికి ఇరువైపులా డ్రైనేజీల్ నిర్మించి గ్రామంలో పూర్తిగా డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేశారు. నిత్యం గ్రామములోని వర్షపు నీరు మరియు నిల్వ మురుగునీరు ఉండి దుర్వాసనతో గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - వి.మాడుగుల : అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి జి.ప్రభాకరరావు ఆదేశించారు. మాడుగుల మండలం ముకుందపురం గ్రామంలో శనివారం ఆయన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం జగనన్న కాలనీ లేఅవుట్లను పరిశీలించారు. నేటికీ ఇంకా ప్రారంభించని ఇలా నిర్మాణాల గురించి మార్పు చేసి అలాంటి వాటిని వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు.

ఉప ఎన్నికల్లో వైసీపీ విజయకేతనం

రెండు వార్డులను కైవసం చేసుకున్న వైసీపీ సంబరాల్లో మునిగిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - కొయ్యూరు : మండలంలోని రేవళ్లు పెదమాకవరం పంచాయతీల్లో నిర్వహించిన వార్డు సభ్యుల ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. మండలంలోని రేవళ్లు పెదమాకవరం నడింపాలెం పంచాయతీలలో ఒక్కో వార్డుకు ఉపఎన్నిక నిర్వహించాల్సి ఉండగా నడింపాలెం పంచాయతీలో వైసీపీ బలపరిచిన అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో అక్కడ తెదేపా అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం అయింది. పెదమాకవరం పంచాయతీలో నిర్వహించిన వార్డు సభ్యుని ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి నర్సి పద్మలత, రేవళ్లు పంచాయతీలో వైసీపీ బలపరిచిన గొట్టువల్లి బాలరాజులమ్మలు గెలుపొందారు. ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ రెండు చోట్ల వైసిపి బలపరిచిన అభ్యర్థులు గెలుపు పై హర్షం వ్యక్తం చేశారు. కాగా నడింపాలెంలో వైసీపీ బలపరిచిన అభ్యర్థిని పోటీలో లేకుండా ఉండేందుకు ఆమెను భయభ్రాంతులకు గురిచేసి రహస్యంగా విత్ డ్రా చేయించారని ప్రతిపక్ష నేతలపై ఆయన మండిపడ్డారు. గెలుపొందిన ఇద్దరు అభ్యర్థులను వైసీపీ నేతలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు కొయ్యూరు సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో ఎస్సైలు రాజారావు లోకేష్ కుమార్ ఎటువంటి అలజడులు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎన్నికల ప్రశాంతంగా ముగియటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి పాఠశాలలో ఘనంగా సైన్సు ఫెస్ట్

విశాలాంధ్ర - ఆనందపురం : విద్యార్థులలలుఉన్న చదువులతో పాటు మేధా శక్తి వెలికి తీయడానికి సైన్స్ ఫెస్ట్ లు ఎంతగానో దోహదపడతాయని అడిషనల్ డైరెక్టర్ విశ్వేశ్వరరావు తెలిపారు ఆనందపురం మండలంలో వెల్లంకి సమీపంలో ఉన్న రవీంద్ర భారతి గ్లోబల్ పాఠశాలలో విద్యార్థులు ఘనంగా కాస్మస్ సైన్సు ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విశాఖ ఎన్ ఎస్ టి ఎల్ అడిసినల్ డైరెక్టరైన కాశీ విశ్వేశ్వర రావు పాల్గొని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు తయారు చేసిన మెథడ్ ఆఫ్ స్వచ్ఛమైన నీరు, విత్తనాలు ,మార్స్ జీపిఎస్ స్పేస్ డిబేట్ క్రౌడ్ సోలార్ పోయినర్, ఇరిగేషన్ సిస్టమ్ ద్వారా చంద్రయాన్ -3 జియో బోర్డు కాన్స్టలేషన్ లాంటి ఎన్నో ప్రోజెక్టు లు ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను, మేధాసంపత్తిని, తెలివి తేటలకు మెచ్చుకున్నారు. పాఠశాల స్థాయి నుండే సైన్సుపై ఆసక్తి పెంచుకోవడం వల్ల కొత్త విషయాలను తెలుసుకోవడంతో పాటు మన పరిజ్ఞానం నేటి సమాజ అవసరాలు కు ఉపయోగ పడేవిధంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం లాంటి ఎంతోమంది మేధావులు గురించి విద్యార్థులుకు వివరించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ వెంకటేశ్వర రావు, ప్రధాన జనరల్ మేనేజర్ వసంత ,జనరల్ మేనేజర్ రమ్య, డి ఎ యం లలిత , సహాయక జనరల్ మేనేజర్లు ఉమామహేశ్వర రావు, రమణ , ప్రిన్సిపల్ మంగలక్ష్మి , విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత వాహనాలను ప్రారంభించిన సాగర్ సిమెంట్ యాజమాన్యం

నూతనంగా ఇన్స్టా పవర్ సిమెంటును లాంఛనంగా ప్రారంభించిన కంపెనీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సమ్మిడి శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - కశింకోట : సాగర్ సిమెంట్ యాజమాన్యం కేవలం వ్యాపార దృక్పథం తోనే కాకుండా పర్యావరణ పరిరక్షణ కు కాలుష్య నివారణ కు కృషి చేస్తున్నామని సంస్థ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సమ్మిడి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మండలం లోని సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ లో ఇన్స్టా పవర్ సిమెంట్ నూతన బ్రాండ్‌ను, కాలుష్య రహిత వాహనాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట తమిళనాడు లో ప్రారంభించిన ఈ నూతన్ సిమెంట్ ను నేడు ఆంధ్ర లో ప్రారంభించనున్నారు. దీనివలన కోస్తా ప్రాంతంలో బాగా ఉపయోగపడుతుంది అన్నారు .ముఖ్యంగా ఫ్లయాస్ వాడడం వలన పర్యావరణ పరి రక్షణకు ఉపయోగపడుతుంది అన్నారు. అదేవిధంగా చైనా నుండి రప్పించిన ఒక కోటి యాభై లక్షల విలువ గల విద్యుత్ రవాణ ట్రక్ లు తీసుకు వచ్చామని దీనివలన వాతావరణం లో ఏటువంటి కార్బన్ పదార్థాలు కలవవు అని తెలిపారు. కాబట్టే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తమవంతుగా రోడ్ టాక్స్ దిగుమతి ఛార్జీలు లేకుండా చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ప్రెసిడెంట్ కట్ట గణేష్,సీనియర్ జనరల్ మేనేజర్ కే.శ్రీనివాసరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 21న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుల పర్యటన

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కన్వీనర్ అచ్యుత్

విశాలాంధ్ర - కొయ్యూరు : ఈనెల 21న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ గొందు సీతారాం మండలంలో పర్యటించనున్నట్లు అల్లూరి జిల్లా కన్వీనర్ డాక్టర్ బాకా లవకుశ, కొయ్యూరు మండల చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కన్వీనర్ అచ్యుత్ లు తెలిపారు. మండల పర్యటనలో భాగంగా గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల, కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటిస్తారన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలలకు అందిస్తున్న వైద్య సదుపాయాలు సేవలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాల్యవివాహాల నిర్మూలనలో ప్రజా ప్రతినిధులు వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఇతర శాఖ అధికారులతో సమావేశం నిర్వహిస్తారని అచ్యుత్ తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర - ముంచింగి పుట్టు : మండల పరిధిలోగల వనుగుమ్మ పంచాయతీ కిరంబోగ్రామం నుండి దొమినిపుట్టు గ్రామం వరకు ఐదు కిలోమీటర్ల గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి ఎంపీడీవో ఆర్ వి ఎస్ రమేష్ శనివారం పరిశీలన చేశారు,ఈ సందర్భంగా వైసీపీ భాగ్యవతి మాట్లాడుతూ కిరంబో గ్రామంలో నుండి దోమినీపుట్ గ్రామం వరకు ట్రైబల్ వెల్ఫేర్ నిధుల నుండీ 50 లక్షలురూపాయలు తో ఐదు కిలోమీటర్లు గ్రావెల్ రోడ్డు పనులు వేగవంతంగా రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని సదరు కాంట్రాక్టర్కు ఆమె ఆదేశించారు,ఈ రహదారి నిర్మాణ పనులు పూర్తయితే ఆ చుట్టు గ్రామాల ప్రజలకు రహదారి కష్టాలు తీరుతుందని ఆమె పేర్కొన్నారు,రహదారి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణం చేపట్టాలని సదరు కాంట్రాక్టర్కు ఆమె ఆదేశించారు.

సీలేరు సర్పంచ్ ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి గెలుపు

విశాలాంధ్ర - సీలేరు : జికేవీధి మండలం సీలేరు పంచాయతీ సర్పంచ్ ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి పాంగి దుర్గో గెలుపొందారు. సీలేరు మేజర్ పంచాయతీలో 20460 కోట్లు ఉండగా శనివారం జరిగిన ఎన్నికల్లో 1089 ఓట్లు పోలయ్యాయి. ఇందులో వైసిపి అభ్యర్థి పాంగి దుర్గోకు 562 ఓట్లు తెలుగుదేశం మద్దతు అభ్యర్థి పాంగి దశరధుకు 427 ఓట్లు, బిజెపి జనసేన మద్దతు అభ్యర్థి పాంగి సుమిత్రకు 65 కోట్లు లభించాయి.వైసిపి అభ్యర్థి పాంగి దుర్గో తెలుగుదేశం అభ్యర్థి పాంగి దశరథపై 135 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యనారాయణ వైసిపి మద్దతు అభ్యర్థి పాంగి దుర్గోకు సీలేరు సర్పంచిగా ఎన్నికైనట్లు దృవీకరణ పత్రంను అందజేశారు. అనంతరం సీలేరు పురవీధుల్లో సర్పంచ్ గా గెలుపొందిన దూరజో తో కలిసి స్థానిక వైసీపీ నాయకులు మండల నాయకులు కలిసి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జికేవీధి ఎంపిపి బోయిన కుమారి, మండల వైసిపి అధ్యక్షులు బబ్బిలి లక్ష్మణ్, సీలేరు, దారకొండ ఎంపిటిసిలు పిల్లా సాంబమూర్తి, మాడి రామన్న, దారకొండ సర్పంచ్ నడిగొట్ల రాజు, బిసి సెల్ అధ్యక్షులు బుజ్జి, కాంగ్రెస్ నాయకులు కారే శ్రీనివాస్, ఎం.సత్తిబాబు, వానపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వేపై సమీక్ష

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల మండల ప్రత్యేకాధికారి జి.ప్రభాకరరావు శనివారం మండలంలో జరుగుతున్న ఓటర్ల సర్వేపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, బిఎల్‌ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంతవరకు ఓటర్ల సర్వే జరిగిన తీరును ఆయన పరిశీలించారు. ఓటర్ల వెరిఫికేషన్ మార్పులు, చేర్పులు నూతన ఓటర్ల నమోదు తదితర పలు విషయాలపై సమీక్ష జరిపి ఈనెల 21 వెరిఫికేషన్ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు ప్రధాన ప్రతిపక్షంలో దుమారం

- యలమంచిలి నాలుగు మండలాల ఇన్ఛార్జిను రాజీనామా చేయమని ఆదేశించిన మాజీ ఎంఎల్ఎ
- ప్రస్తుత పార్టీ నియోజక ఇన్చార్జులకు సహకరించడం లేదనే ఆరోపణ
- షాక్ లో తెలుగు తమ్ముళ్లు - మరో ఐదు రోజుల్లో మళ్లీ సమావేశం - సీటు ఉంటుందో లేదో అన్న టెన్షన్లో టీడీపీ ఇన్ఛార్జ్ ప్రగడ
- తమ పదవులకు ఎసరేంటంటూ మండల బాధ్యుల వేదన

విశాలాంధ్ర బ్యూరోచీ అనకాపల్లి : సార్వత్రిక ఎన్నికల జోషలో ఉన్న ప్రధాన ప్రతిపక్ష పార్టీలో ఒక్కసారిగా కలవరం మొదలైంది. ఇప్పటికే పొత్తుల అంశం తేలకపోవడంతో కలిసి వస్తుందనుకున్న జనసేన వేగం పెంచడంతో టీడీపీ అభ్యర్థుల్లో కలవరం మొదలయ్యింది. ఎక్కడికక్కడ పొత్తులో భాగంగా తమ సీటు ఎసరు పెడతారని భావిస్తున్నారో అక్కడి టీడీపీ ఇన్చార్జిల్లో అభద్రతా భావం పెరిగింది. అనకాపల్లి జిల్లాలోని అసెంబ్లీ సీటుని పొత్తులో భాగంగా జనసేన ఆశిస్తున్న నియోజకవర్గాల్లో యలమంచిలి పేరు భాగానే వినిపిస్తోంది. దీనికి ప్రధాన కారణమూ లేకపోలేదు. ఇక్కడి యలమంచిలి నియోజక వర్గ ఇన్ఛార్జ్ సుందరపు విజయ్ కుమార్ ఆ పార్టీలో కీలక పదివిలో ఉండటంతో పాటు అధినేత పవన్కు సన్నిహితంగా మెలుగుతున్నారనే ప్రచారం ఉంది. ఈ తలనొప్పితో బాధపడుతున్న యలమంచిలి నియోజక వర్గ టీడీపీ ఇన్ఛార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పరోక్షంగా తన నియోజకవర్గంలోని మండలాల ఇన్ఛార్జిలకు షాక్ ఇచ్చారు.

స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని సీనియర్ నేత పిలుపు....

ఈ పరిణామాల నేపథ్యంలో అటు ఇన్ఛార్జ్, ఇటు మండలాల ఇన్ఛార్జ్‌కు నెలకొన్న సందిగ్ధతకు తోడు శుక్రవారం యలమంచిలి. నియోజక వర్గంలో జరిగిన పరిణామం టీడీపీ శ్రేణులను విస్మయపరించింది. మాజీ ఎంఎల్ఎ, మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు టీడీపీ సమావేశంలో నాలుగు మండలాల ఇన్ఛార్జిను రాజీనామా చేయమని కోరారు.మండల పార్టీ బాధ్యతల నుంచి స్వచ్ఛంధంగా తప్పుకోండని సూచించారు. గత కొద్ది రోజుల నుంచి నియోజక వర్గంలో మూడు మండలాలకు చెందిన మండల ఇన్ఛార్జితో నియోజక వర్గ ఇన్ఛార్జ్ ప్రగడకు పొసగడం లేదు. తనకు సహకరించడం లేదని ప్రగడ భావిస్తుండగా, మండలాల్లో రెండో వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారని మండలాల బాధ్యులు ఆరోపిస్తున్నారు.చిలికి చిలికి గాలీ వానలా మారుతున్న ఈ వ్యవహారాన్ని ఎలాగైనా చక్కదిద్దాలని రంగంలోకి దిగిన పప్పల వ్యాఖ్యలతో టీడీపీ మండలాల బాధ్యులు ఖంగుతున్నారు. అయితే ముందుగా పప్పల చలపతిరావు ఆయా నేతలకు ఎటువంటి గొడవలు చేయొద్దని నియోజక వర్గ ఇన్ఛార్జ్ పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించడంతో కొందరు రగిలి పోతున్నా, భయటకు ఏం మాట్లాడలేక పోయారు. గతంలో నియోజక వర్గ టీడీపీని నియంత్రించే ఒక వృద్ధ నేత మృతి చెందడం, ఆయా కుటుంబీకులు వైఎస్సార్ సీపీలోకి చేరడం, రాంబిల్లికి చెందిన కీలక నేత మృతి చెందడంతో టీడీపీ శ్రేణులో ఇప్పటికే ఒకింత అభద్రతా భావం నెలకొంది. ఉన్న సీనియర్లో కాస్త శాంతంగా ఉండే చలపతిరావు సైతం నియోజక వర్గ ఇన్ఛార్జ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆక్రోశం ఇప్పుడు మండలాల బాధ్యుల్లో నెలకొంది. అయితే రాజీనామా అంశంపై ఎటూ తేల్చకుండా సమావేశం వాయిదా వేశారు. మరో ఐదు రోజుల్లో సమావేశమై స్వచ్ఛందంగా రాజీనామా చేయడమా..? లేక తిరుగుబాటు చేయడమా ..? అనేది మండల బాధ్యులు నిర్ణయించుకోనున్నారు. ప్రస్తుతం యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ మండలాల బాధ్యుల రాజీనామా అంశం తీవ్ర దుమారాన్ని రేపుతోంది.